# ప్రజాజ్యోతి

## నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

మంగళవారం । 30 । ఏప్రిల్ । 2024 పేజీలు: 10


## మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్
# పకడ్బందీగా చేపట్టాలి



2

## లోకసభ స్థానం నుండి నామినేషన్లను ఉపసంహరించుకున్న
# 9 మంది అభ్యర్థులు




**నల్గొండ లోకసభ ఎన్నికల బరిలో 22 మంది అభ్యర్థులు పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన వెల్లడి**

నల్లగొండ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి): సోమవారం నాటి నామినేషన్ల ఉపసంహరణ అనంతరం నల్గొండ లోకసభ స్థానానికి 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్లో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాణిక్ రావు సూర్యవంశీ తో కలిసి ఏర్పాటుచేసిన మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ నల్గొండ లోక సభ స్థానానికి మొత్తం 31 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఉపసంహరణ గడువైన సోమవారం 9 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, దీంతో 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ ఎన్నికల నిబంధనల ప్రకారం గుర్తులు సైతం కేటాయించినట్లు తెలిపారు. నల్గొండ లోకసభ నియోజకవర్గం పరిధిలో మొత్తం 17 లక్షల 25,465 మంది ఓటర్లు ఉండగా, అందులో

..మిగతా 2లో

## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా
# ధైర్యంగా ముందుకు సాగాలి

జిల్లా వైద్య అధికారి పాపారావు

10



## అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా నమోదు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంతు కే.జెండగే



10

## బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేసేందుకు
# కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తాం

మద్దతు తెలిపిన సిపిఎం

అత్యధిక మెజారిటీతో రఘువీర్ రెడ్డి గెలుపు ఖాయం - జూలకంటి





# నిర్దేశించిన ప్రాంతంలో వెబ్ కెమెరాలు అమార్చాలి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):లోక్ సభా ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు అమర్చాలి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూచించారు.సోమవారం కలెక్టరేట్ కన్ఫరెన్సు హాల్ లో నోడల్ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో యస్.పి. రాహుల్ హెగ్డే,ఆదనవు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థుల ఉప సంహరణ అనంతరం పోటీ లో నిలబడే అభ్యర్థుల ఖరారు కానుండడంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను మరింత పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.సువిద పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని అలాగే అభ్యర్థులు కొన్ని వాహనాల పర్మిషన్లతో మరికొన్ని వాహనాలు ప్రచారం చేస్తే అట్టి వాహనాలు గుర్తించి కేసులు నమోదు చేయాలని తెలిపారు.దినపత్రికలు,సోషల్ మీడియా లలో వచ్చే వార్తలు,ప్రకటనలు గుర్తించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు.నియోజక వర్గాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల సిబ్బందితో తరుచుగా మౌలిక వసతుల కల్పనపై సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు.అదేవిదంగా విలేజ్ పోలీస్ వాలంటారీ లు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు సహాయ సహకారాలు అందించాలని,వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో చల్లటి త్రాగునీరు,ఓ ఆర్ ఎస్ అలాగే మెడికల్ శిబిరాలు ఉండాలని సూచించారు.వెబ్ క్యాస్టింగ్ నిర్దేశించిన ప్రాంతాలలో ఉండాలని అలాగే క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్ లలో ఉండాలని తెలిపారు.నల్గొండ,భువనగిరి లలో రెండేసి ఈవీఎంఎస్ వినియోగం లో ఉన్నందున బి.యు లను మల్టిపుల్ ర్యాండమైజేషన్ చేపట్టాలని సూచించారు.క్రిటికల్ ప్రాంతాలలో పోలీసు,రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎం.ఎల్.సి. ఎన్నికల నోటిఫికేషన్ మే 2 న విడుదల తో నామినేషన్ల స్వీకరణ 9న,27 న పోలింగ్,జూన్ 5న కౌంటింగ్ ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.తదుపరి యస్.పి. రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పోలీస్,సెక్టార్ అధికారులు కేంద్రాలను ముందుగా పరిశీలన చేయాలని సూచించారు.ఎఫ్.ఎస్.టి.,ఎస్.ఎస్.టి బృందాలు అభ్యర్థుల సమావేశాలు అలాగే ర్యాలీలు వీడియో తీయాలని వాహనాల అనుమతులు పరిశీలించాలని సూచించారు.ఇప్పటికే క్రిటికల్ ప్రాంతాలు,కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచామని సెక్టార్ అధికారులు,పోలీస్ సెక్టార్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

# లోకసభ స్థానం నుండి నామినేషన్లను ఉపసంహరించుకున్న 9 మంది అభ్యర్థులు

మొదటి పేజీ తరువాయి...

ఎనిమిది లక్షల 80,453 మంది మహిళా ఓటర్లు, ఎనిమిది లక్షల44,843 మంది పురుష ఓటర్లు ఉన్నారని ,7739 మంది సర్వీస్ ఓటర్లు, 18 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న, మొదటిసారి ఓటు హక్కు వచ్చినవారు 61143 మంది, 85 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 9592 మంది, దివ్యంగ ఓటర్లు 33,890 మంది నమోదయ్యారని ఆమె వెల్లడించారు. ఓటర్లలో ప్రత్యేకించి నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారిని చేతన్యం చేసేందుకుగాను జిల్లా వ్యాప్తంగా 5 కే రన్లు, 2 కే రన్లతో పాటు, ఈవీఎం ల పై ఓటరు అవగాహన కై కటౌట్లు, హోర్డింగ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటిసారి ఓటు హక్కు పొందిన వారందరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, అలాగే దివ్యంగ ఓటర్లకు మే 3 వ తేదీ నుండి హోమ్ వోటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, ఇందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక్కో బృందానికి సూక్ష్మ పరిశీలకులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని, వీరందరూ నల్గొండ లోకసభ పరిధిలో ఏర్పాటు చేసే 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని కోరారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలన్ని సంబంధిత అసెంబ్లీ నియోజక వర్గాలకు పంపించడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో రాండమైజేషన్ తర్వాత పోలింగ్ కేంద్రాలకు పంపించనున్నట్లు తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరూ కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల ప్రవర్తన నియమాలని తప్పకుండా పాటించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి సక్రమ అమలుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 5 కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని,



ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం కోసం అభ్యర్థులు ఎం సి ఎం సి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా అనుమతి లేకుండా ప్రచారం నిర్వహించినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలాలు ఆస్తులపై ప్రచారం నిర్వహించకూడదని, ప్రైవేటు వ్యక్తుల ఇండ్లపై ప్రచారం చేసినప్పటికీ సంబంధిత యజమాని అనుమతి తీసుకోవాలని తెలియజేశారు. వాహనాలు, ఇతర అనుమతులకు కలెక్టర్ కార్యాలయంలో సువిధ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు పనిచేసే విధంగా ఇక్కడ అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, ఆన్లైన్ లోనే కాకుండా ఆఫ్ లైన్ ద్వారా సైతం అనుమతులు తీసుకోవచ్చని, పార్లమెంటు నియోజకవర్గం మొత్తానికి రిటర్నింగ్ అధికారి ద్వారా, సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం వరకైతే ఆయా ఏఆర్ఓ ల ద్వారా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులకై సమాచారానికై జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని 1950 హెల్ప్ లైన్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో స్వేచ్ఛగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఈ నెల 25 వ తేదీ నుండి ఓటర్ చీటీలను సైతం పంపిణీ చేయడం మొదలుపెట్టామని, వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని ,ప్రత్యేకించి ఒక మెడికల్ కిట్టును ఏర్పాటు చేసి అందులో ప్రత్యేకంగా ఓ ఆర్ఎస్ పాకెట్లు, మందులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, లైట్లు, ఫ్యాన్ వంటివి ఏర్పాటు చేశామని అందువల్ల జిల్లాలోని ఓటర్లందరూ పెద్ద ఎత్తున మే 13 వ తేదీ నిర్వహించే లోకసభ ఎన్నికల పోలింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. నల్గొండ పార్లమెంటుకు నిర్వహించే ఎన్నికలను పరిశీలించేందుకుగాను కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశిని సాధారణ పరిశీలకులుగా నియమించిందని, అన్ని పార్టీల అభ్యర్థులు అలాగే జిల్లా ప్రజలు ఎన్నికలకు సంబంధించి ఏవైనా ప్రత్యేకించి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి వీరి అధికారిక ఫోన్ నెంబర్ 7337046757 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ లోక సభ ఎన్నికల ప్రవర్తనా నియమాలు అమలలో భాగంగా ఇదివరకే నగదు, మద్యం, ఇతర విలువైన ఆభరణాలు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు కేవలం రెండు వారాలు మాత్రమే మిగిలి ఉన్నందున మరింత జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. 50 వేలకు మించి నగదు వెల్లేవారు సరైన విధంగా ఆధారాలతో సహా వెళ్లినట్లయితే ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం జరుగుతుందని, అక్రమంగా తీసుకువెళ్లే నగదు బంగారు మద్యం తదితర వాటిని విడుదల చేసే విషయంలో తక్షణమే స్పందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ లోకసభ ఎన్నికల డిప్యూటీ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు హాజరయ్యారు.

# బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేసేందుకు కాంగ్రెస్ తో కలిసి పని చేస్తాం

**మద్దతు తెలిపిన సిపిఎం**

**అత్యధిక మెజారిటీతో రఘువీర్ రెడ్డి గెలుపు ఖాయం - జూలకంటి**



మిర్యాలగూడ, ఏప్రిల్ 29,( ప్రజా జ్యోతి ): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చరిత్రను తిరగ రాసేలా రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్పీ కన్వెన్షన్ లో సిపిఎం నల్గొండ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు ఆ సమావేశానికి ఆయనతోపాటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ లు హాజరయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి సిపిఎం పార్టీ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల కలయిక ప్రజాస్వామ్య వాదులు హర్షిస్తున్నారని అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు దక్కకుండా చేయాలన్నారు. కమ్యూనిస్టులతో తనకున్న అనుబంధం, ఆత్మీయత మరువలేనిదని, ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి రఘువీర్‌రెడ్డి పోటీ చేయడం హర్షణీయమన్నారు.నల్లగొండ పార్లమెంట్ స్థానంలో ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీ

యోధులు రావినారాయణరెడ్డి మెజారిటీ దేశ చరిత్రలో నిలిచిపోయిందని, మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చరిత్ర పునరావృత మయ్యేందుకు కామ్రేడ్లు తమతో కలిసి కదం తొక్కాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ పార్టీని ఓడించేందుకు దేశ వ్యాప్తంగా లౌకిక శక్తులు ఏకమై పోరాటాలు చేస్తున్నామని, అందులో భాగంగానే తెలంగాణాలో 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు బేషరతుగా మద్దతు ఇస్తున్నామన్నారు. కేంద్రంలో బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. దేశ సంపాదన కొల్లగొట్టి బడా బాబులకు అప్పజెప్పి మత విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పదేళ్ల కాలంలో దేశం అప్పుల పాలయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మోడీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, ఓటమి భయం పట్టుకుందన్నారు.దేశానికి పట్టిన మోడీ గ్రహణాన్ని వదిలించాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మహిళలకు రక్షణ ఉండాలంటే లౌకిక శక్తులను పార్లమెంటుకు పంపించాలన్నారు. మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఇంటింటికి తిరిగి వివరించి ప్రజల్లో చైతన్య తీసుకురావాలని కోరారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి అత్యధిక మెజారిటీ సాధించేందుకు కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రధానంగా ఎస్ఎల్‌బీసీ, లిఫ్ట్‌ఇరిగేషన్లను పూర్తి చేసి సాగు నీటితోపాటు తాగునీరు అందించేం దుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జున్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, పాలడుగు నాగార్జున పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాస%శీ%, కూన్రెడ్డి నాగిరెడ్డి, వారి పల్లి శేఖర్ రావు నేమ్మది వెంకటేశ్వర్లు, పోలిశెట్టి యాదగిరి, నగరపు పాండు మధురమెట్ల వెంకటేశ్వరరావు మట్టపల్లి సైదులు, తోట గోపి, చెరుకు ఏకలక్ష్మీ, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

**ఎండ తీవ్రత పై అన్ని చర్యలు చేపట్టాలి**

**త్రాగునీటి సరఫరాపై ప్రజాభిప్రాయలను తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**




సూర్యాపేట జిల్లాలో తాగునీటి ఎద్దడిపై సమ్మర్ యాక్షన్ ప్రకారం పటిష్ఠ చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో త్రాగునీటి ఎద్దడి చేపట్టవలసిన నివారణ చర్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో యస్.పి.రాహుల్ హెగ్డే,అదనపు కలెక్టర్ బి.ఎస్.లత లతో కలసి పాల్గొన్నారు.మే మాసంలో అధిక ఎండ తీవ్రత దృష్ట్యా జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి కలగకుండా మున్సిపల్,మండల అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిదంగా తహాశీల్దార్లు,ఎంపీడీఓ,ఆర్.డబ్ల్యూ.ఎస్.ఏ. ఈ అలాగే పంచాయతీ సెక్రెటరీలు చేపట్టే వివిధ పనుల యొక్క నిధులు మంజూరుకై అధికారుల సంతకాలు ఉండాలని సూచించారు.హుజూర్ నగర్,మేల్లచెర్వు,మట్టం పల్లి మండలాల ప్రత్యేక అధికారులు త్రాగునీటి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.సూర్యాపేట పట్టణం లోని 3,4,5 వార్డులలో త్రాగునీటి సమస్య కొంత ఉన్నందున మున్సిపల్ ట్యాంకర్స్ ద్వారా సరఫరా చేయాలని సూచించారు.త్రాగునీటి పై ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు.మండల స్పెషల్ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం లోడింగ్,అన్ లోడింగ్ లను పరిశీలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర రావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు,ఆర్.డి.ఓ వేణు మాధవ్,డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్,సి.పి.ఓ కిషన్,డి.ఎఫ్.ఓ రూపెందర్ సింగ్,డి.ఈ.ఓ అశోక్,ప్రత్యేక అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,ఏ.ఓ సుదర్శన్ రెడ్డి,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు,ఈడీఎం గఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.

# లాడ్జిలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కోదాడ పట్టణ పోలీసులు

కోదాడ టౌన్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని పలు లాడ్జిలను పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రాత్రి వేళలో లాడ్జిలో బస చేసే వ్యక్తుల వివరాలను పరిశీలించి కొత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలు ఆరా తీశారు. లాడ్జిలో బస చేసే వ్యక్తుల ఆధార్ కార్డులు ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ ను నిర్వహించాలని లాడ్జి నిర్వాహకులకు సూచించారు. అనుమానిత వ్యక్తులు, అపరిచిత వ్యక్తులు వచ్చినప్పుడు లాడ్జిలో బస చేసిన సమయంలో పోలీసులకు తప్పక సమాచారం అందించాలన్నారు.చట్ట విరుద్ధంగా ఎవరికి గదులు ఇవ్వరాదని లాడ్జి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటుచేసుకోవాలన్నారు.లాడ్జిల్లో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు తావిచ్చిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇ తనికి లో ఏఎస్ఐ పులి. వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# అనాథాశ్రమంలో అన్నదానం

నడిగూడెం, ఏప్రిల్ 29 ,ప్రజా జ్యోతి: వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ పట్టణంలో గల శెనగల రాధాకృష్ణ సేవా సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న అనాథాశ్రమంలో నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని, వెంకట రెడ్డి దంపతులు సోమవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాథ పిల్లల నడుమ తమ పెళ్లి రోజు వేడుకలను జరుపుకోవడం ఎనలేని సంతోషాన్ని కలిగించిందని వారు పేర్కొన్నారు. అనంతరం సంస్థ నిర్వాహకులు వారిని అభినందించారు.



# ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నడిగూడెం ,ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి: ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చటం అభినందనీయమని స్థానిక ఎంపీటీసీ గుండు శ్రీను మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ లు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఆంజనేయస్వామి గుడి వద్ద ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్రం నీ ప్రారంభించి వారు మాట్లాడుతూ వేసవికాలంలో ఎక్కువగా ఎండ తీవ్రత ఉండటం వల్ల దారిన పోయే ప్రజలు కు చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు పద్మావతి యువసేన ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని సభ్యులను అభినందించారు ఉత్తమ్ పద్మావతి యువసేన మండల అధ్యక్షుడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పగడాల ప్రభాకర్ జిల్లా బీసీ సంఘం నాయకులు కాసాని శివలింగం ఎలక రామిరెడ్డి కాసాని వెంకన్న వేపూరి తిరపతమ్మ సుదీర్ యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి గుండు మహేందర్ మాజీ వార్డ్ నెంబర్లు పల్లపు శ్రీను దున్న లింగయ్య నాగవరపు రాము గుండు విజయ రామారావు దున్న నాగరాజు వల్లెపు శ్రీను కాసాని శివ దున్న శ్రీకాంత్ దున్న దినేష్ దున్న దున్న రాజీవ్ శ్రీను దేవరంగుల నరహరికాసాని గోపీనాథ్ గుంజ మురళి నాగరాజు రాజా నాని రామిరెడ్డి ఖుషి విజయ్ సందీప్ మహేష్ వంశీ నరేష్ రాహుల్ తదితరులు ఉన్నారు....





# మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలి

హాలియా,ఏప్రిల్29(ప్రజా జ్యోతి): మే 1న జరిగే మేడే ఉత్సవాలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ అన్వరుద్దీన్ కోరారు.సోమవారం హాలియాలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న విధానాలు కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ఉన్నాయని వీటిని కార్మిక వర్గం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.మే 1న హాలియా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక విభాగం ఐఎన్ టి యుసి ఆధ్వర్యంలో నిర్వహించే మేడే కార్యక్రమంలో కార్మికులు, కార్యకర్తలు,అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పయనీర్ హైబ్రిడ్ వరి విత్తనాలపై క్షేత్ర ప్రదర్శన

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని జూలూర్ గ్రామంలో కోర్టేవా అగ్రి సైన్స్ ఆధ్వర్యంలో రైతులకు పయనీర్ హైబ్రిడ్ 27 పి37 వరి విత్తనాలపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పయనీర్ కంపెనీ టిఎస్ ఎం.రవళి మాట్లాడుతూ ఎకరానికి 6 కిలోల విత్తనాలు వాడుకొని సాగులో మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చు అని పయనీర్ 27 పి 37 వాతావరణంలో పరిస్థితులను తట్టుకొని పొడవాటు గొలుసులు ప్రతి ఒక్క గింజ కూడా పాలు పోసుకొని తాలు లేకుండా ప్రకాశవంతమైన దాన్యం వస్తుంది అన్నారు. పయనీర్ వరిని మునినది నీరు అయినా బోరుబావుల కింద ఆయన సాగు చేసుకుని అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు.




ఈ కార్యక్రమంలో పయనీర్ కంపెనీ ఎండి ఆర్ మహేష్ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలపై పోరాడే జహంగిర్‌ని గెలిపించండి

నాంపల్లి,ఏప్రిల్,29(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలో సోమవారం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ గెలుపుని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఆశ కల్పించి పది సంవత్సరాలు మోసగించిన బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. అధికారంలోకి రాకముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్యపెట్టిన బిజెపిని ఓడించాలని నిరుద్యోగులు ఉపాధి లేక పని లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన తెలిపారు. నిరుద్యోగ సమస్య రూపు మార్చాలంటే పోరాడే ఎర్రజెండా అభ్యర్థి కామ్రేడ్ ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శంకర్, వెంకటయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.





## చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భువనగిరి,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) : భువనగిరి పట్టణ బూత్ కమిటీ సమావేశం,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన, 6గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు,అందిస్తున్న సేవలను,ఇతర ప్రభుత్వ పథకాలను గడప గడపకు వెళ్లి వివరించి అభివృద్దే పరామవధిగా ఓట్లు అభ్యర్దించి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.దేశం మొత్తం మార్పు కోరుకుం టుందని ఖచ్చితంగా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని జ్యోత్స్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్,పోత్నాక్ ప్రమోద్ కుమార్.తాంగేళ్లపల్లి రవి కుమార్ బర్రె జహంగీర్. దొనకొండ వనిత రాములు, చిక్కుల వెంకటేష్. బిస్కుంట్ల సత్య నారాయణ. ఈరపాక నర్సింహా. గంగ. ఆదినారాయన నాగరాజు. అవైస్ చిస్తీ. పిట్టలబాలరాజ్. జిట్టా వేణు. సత్యనారాయణ. బెండ శ్రీకాంత్. తోటకోరి వెంకటేష్ పవన్. ఆబెద్ అలీ మజర్. బర్రె నరేష్. గుర్రాల శ్రీనివాస్. రమణ తదితరులు పాల్గున్నారు

## దైవజనుల మండల కమిటీ సమావేశం

**మండల కమిటీలో మాట్లాడుతున్న కుమార్**

ఆలేరు, మార్చి 29, (ప్రజాజ్యోతి): ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆలేరు దైవజనుల మండల కమిటీ సమావేశం సోమవారం ఆలేరు పట్టణంలో జరిగింది. నేడు జరిగిన ప్రథమ కూడిక ఐపిసి చర్చి సమావేశమునకు ఖమ్మం కు చెందిన యువ దైవజనుడు కుమార్ హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యత సహవాసం, కాపరి సామర్థ్యం గురించి బలమైన వాక్యా సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ కండువాలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు జి జీవరత్నం, కార్యదర్శి ప్రభుదాస్, ఉపాధ్యక్షుడిగా బి భూషణం, కోశాధికారిగా బి జయరాజ్, పాస్టర్ల గౌరవ సలహాదారునిగా ఒగ్గు క్రిస్టఫర్ సువార్తికుడు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కుమార్ వారికి గౌరవమైన విందు ఇచ్చారు.




# భువనగిరిలో బిజెపి గెలుపు ఖాయం



తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి ): భువనగిరిలో బిజెపి గెలుపు ఖాయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు .సోమవారం తుర్కపల్లి మండలం మాదాపురం, మల్కాపురం ,తుర్కపల్లి, వెంకటాపూర్ ,దత్తాయిపల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అటు కేంద్రంలో ఇటు భువనగిరిలో బిజెపి పార్టీ గెలుస్తుంది అన్న భయంతో మతిభ్రమించి కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. 40 సీట్లు రావని తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని అన్నారు. రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలోపేతం చేశారని, 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో దేశ ప్రథమ పౌరురాలుగా ఒక గిరిజన మహిళలు చేసిన ఘనత భారతీయ జనతా పార్టీని, ఎస్టీ, ఎస్సీ లను మంత్రులుగా చేసిన ఘనత బిజెపికి ఉన్నదని అన్నారు. ఓబీసీకి రిజర్వేషన్లు కల్పించినట్లు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు నెలకొల్పినట్లు తెలిపారు. భువనగిరిలో బూరా ఎంట్రీ తో ఒక్కసారిగా మార్పు వచ్చిందని, కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు. 23న బిజెపి నామినేషన్ ర్యాలీ చూసి బిజెపి గెలుపు ఖరారు అయిందని అన్నారు. ఓర్వలేక దుష్ప్రచారాలు చేసిన ఎడల ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. దమ్ము ధైర్యం ఉంటే ఎన్నికల్లో గెలవాలని సూచించారు. కోమటిరెడ్డి రాజకీయం చేసి బీసీలను అనగా తొక్కాలని చూస్తున్నట్లు తెలిపారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఎంపీ, ఎమ్మెల్యేలుగా గెలిచి భువనగిరికి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని అన్నారు. తాను బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంపీగా గెలిచి లక్ష కోట్ల సంపద వెచ్చించినట్లు తెలిపారు. సకల జనుల అండ బిజెపి జెండా అని అన్నారు. వెన్నుపోటు రాజకీయాలు మానుకోవాలని ధైర్యంగా గెలిపించి చూపించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీ, సబ్ ప్లాన్ స్కీం, వెంచర్ క్యాపిటల్ ఫండ్, ఆదివాసి ఉత్పత్తుల మార్కెటింగ్ స్కిల్ డెవలప్మెంట్ స్కీములను ప్రవేశపెట్టిందని, ఘనత బిజెపి అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి పడాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్ ,ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నరేందర్ నాయక్ ,యువ మోర్చా మండల అధ్యక్షుడు భాస్కర్ నాయక్ ,మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కార్యదర్శి వేముల నరేష్, పార్లమెంటు ప్రబారి పాపారావు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మేకల లావణ్య, మండల పార్టీ ఉపాధ్యక్షురాలు గోనే స్వరూప, జిల్లా కార్యవర్గ సభ్యులు డొంకెని రాజు గౌడ్, ఆకుల రమేష్, ఆకుల సైదులు ,కృష్ణ గౌడ్ ,చిన్న చలమయ్య ,ఓ బి సి మోర్చా మండల అధ్యక్షుడు చిలుకూరి రమేష్ ,నాయకులు మోతుకుపల్లి బిక్షపతి ,పాముల రామచంద్రం, రేణిగుంట భాస్కర్ ,ఎలాగల భాను, తరుణ్ శ్రీహరి, చాన్ చాంద్, కందుకూరి వేణు, సాయి నాయక్, సురేష్ నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిని విమర్శిస్తే ఖబర్దార్ జగదీష్ రెడ్డి

**ఒళ్ళు దగ్గర పెట్టుకుని జాగ్రత్తగా మాట్లాడాలి .**

**స్కూటర్ మీద తిరిగి వందల ఎకరాల భూములు వేలకోట్ల రూపాయలు ఎలా సంపాదించారు.**

**మండల కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్.**



నడిగూడెం, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి: విద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకుని జాగ్రత్తగా మాట్లాడాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరు సుధీర్ హెచ్చరించారు సోమవారం ఆయన విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారాల్లో భాగంగా నెగడు మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం జరిగిన టిఆర్ఎస్ సభలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పైన తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని నీతి నిజాయితీగా గత 30 సంవత్సరాల నుండి అవినీతి మచ్చ లేకుండా అధికారం ఉన్నా లేక లేకున్నా ఓడిపోయిన ప్రజల కోసం నియోజకవర్గాల అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చి సీసీ రోడ్లు డ్రైనేజీ కలవలు ఆర్ అండ్ బి రోడ్లు లిఫ్ట్ ఇరిగేషన్లు విద్యా వైద్యం మౌలిక సదుపాయాలు తాగునీరు సాగునీరు కోసం వేల కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తులను విమర్శిస్తే టిఆర్ఎస్ నాయకులకు జగదీష్ రెడ్డికి ప్రజలు దగ్గర గుణపాఠం చెబుతారన్నారు గడిచిన 10 సంవత్సరాలు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులో పాలు చేసి ఉద్యోగాలు లేక ఉపాధి లేక నిరుద్యోగ యువకులు ఆత్మహత్య చేసుకుంటే కనీసం ఓదార్పుని వ్యక్తి కోదాడ నియోజకవర్గానికి నడిగూడెం మండలానికి ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకురాని నాయకులు ఈరోజు అభివృద్ధి చేసే నాయకుల పైన విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు స్కూటీ మీద తిరిగిన జగదీష్ రెడ్డికి ఈరోజు వందల ఎకరాలు వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు గెలిచిన వందరోజుల్లోపే మండలానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేసి సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు తాగునీరు సమస్యలు పరిష్కారానికి కృషి చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతి లను విమర్శిస్తే ఖబర్దార్ జగదీరెడ్డిని టిఆర్ఎస్ నాయకులను తరిమికొడతామని ఆయన హెచ్చరించారు....

# చలివేంద్రాన్ని ప్రారంభించిన దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి

**చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన నేనావత్ శ్రీను సరిత లను అభినందించిన ఎంపీపీ**





కొండ మల్లేపల్లి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం దోహదపడుతుందని కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోనీ చింతచెట్టు తండలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నేనావత్ శ్రీను సరిత సౌజన్యంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించరు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, ప్రస్తుతం ఎండలు అత్యధికంగా ఉండటంతో ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని చెప్పారు. ప్రజలు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కైక బద్ధు నాయక్ , సాత్రం,చంద్రు,ఎన్. రెడ్డి, బాల, లాకు, హెమ్లు, జామ్లు , లాక్య, అలివేల, బుజ్జి, సోనా, విజయ, మంగి తదితరులు పాల్గొన్నారు.

# కాలం తెచ్చిన కరువు కాదు- ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

**సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామచంద్రనాయక్**





పెన్ పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి): కాలం తెచ్చిన కరువు కాదు ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని సూర్యాపేట నియోజకవర్గ పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జ్ ఇస్లావత్తు రామచంద్రనాయక్ అన్నారు. సింగారెడ్డి పాలెం, న్యూ బంజర హిల్స్ , మహమ్మదాపురం లో సోమవారం మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశానుసారం మే13 వ తారీకున జరగనున్న పార్లమెంటు ఎన్నికలకు కంచర్ల కృష్ణారెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలోకి వచ్చి రైతు పొలాల్లోకి నీళ్లు తెస్తే,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రైతు కళ్ళల్లో నీళ్లు తెచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతున్నారని కాంగ్రెస్ మోసపూరిత మాటలు కారణంగా మళ్ళీ ప్రజలు మోసపోవద్దని పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమములో మాజీ మంత్రి వ్యక్తిగత సహాయకులు బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎంపీపీ నెమ్మది బిక్షం, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, మండల బి.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, నాతాల జానకిరామ్ రెడ్డి, తూముల ఇంద్రసేనారావు, ముదిరెడ్డి రాజేష్ రెడ్డి, పొదిలి నాగార్జున్, జూలకంటి వెంకటరెడ్డి, యగ్గడి మురళి, కొండ జానకి రాములు, మామిడి నాగయ్య, మిర్యాల వెంకటేశ్వర్లు, సింగారెడ్డి పాలెం గ్రామ మాజీ సర్పంచ్ లు షేక్ షరీఫుద్దీన్, ధారావత్ బిక్షం నాయక్, కొండేటి రజిని సుధాకర్ ,మాజీ ఉపసర్పంచ్ పేర్ల లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పేర్ల లింగయ్య, పేర్ల మల్లయ్య, తమ్మనబోయిన మాధవరావు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మేడే పండుగను జయప్రదం చేయండి

**సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు**



పెన్ పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను గ్రామాలలో వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం నినాదించిన మహా జ్వాల గటం 138 సంవత్సరాల క్రితం కార్మికులు సాగించిన పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయి ఆ స్ఫూర్తి ప్రపంచ దేశాలతో కార్మిక వర్గం సంగటితమైతే తమ హక్కులు సాధించుకోవచ్చునని నమ్మకంతో ముందుకు కదిలారు అనేక చట్టాలు రూపొందించగలిగారు అటువంటి గొప్ప చరిత్ర కలిగిన ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటారు కార్మిక సంఘాల నిర్మాణం అణగదొక్కబడిన కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం చైతన్యవంతంగా పోరాటాలు జరపడానికి వీలుగా కార్మిక సంఘాలు నిర్మాణానికి పూనుకొన్నది చారిత్రకమైన మేడే1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 18- 20గంటల పని విధానానికి లక్ష సాధనకు శ్రామిక వర్గ ఐక్యత కీలకము మేడే రగిలించిన పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకుని అమరులు ఆశల అడుగుజాడలో కార్మిక వర్గం కదం తొక్కాలి మేడే గతించిన చరిత్ర కాదు గర్జిస్తున్న కార్మికుల జన చరిత్ర అని నినాదించాలి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపినదాడిలో తమ రక్తాన్ని చిందించిపోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు. అప్పటినుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే ఒకటవ తేదీన "మేడే" ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గుర్రం గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు బొమ్మిరెడ్డి గోపిరెడ్డి కొండమిది రాములు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై పాలక, ప్రతిపక్ష అభ్యర్థులు అభిప్రాయాలు తెలపాలి

**విలేఖలతో మాట్లాడుతున్న పసుపు నూరి వీరేశం**



ఆలేరు, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి): ఆలేరు నియోజ కవర్గ ప్రజల ఆకాంక్ష రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై పాలక, ప్రతిపక్ష అభ్యర్థులు తమ అభిప్రాయాలను తెలపాలని, ప్రజలకు స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు పట్టణంలోని వై ఎస్ ఎన్ గార్డెన్ లో జరిగిన పోరాట కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థు లు ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై స్పష్టమైన వైఖరిని ప్రజలకు తెలపాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రకటన చేసిన దాని అమలులో విఫలం ఆ పార్టీ ఓటమికి గురి అయిం దని, ఎన్నో రోజులుగా ఆలేరు ప్రజలు డిమాండ్ చేస్తున్న రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సాయి శక్తుల కృషి చేస్తాన ని అధికారంలోకి వచ్చిన వెంటనే రెవిన్యూ డివిజన్ ఏర్పాటుపై ప్రకటన చేపిస్తానని కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందిన బీర్ల ఐలయ్య వంద రోజులు గడుస్తున్న దానిపై కార్యాచరణ పెట్టకపోవడం పై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో మరోమారు ఆలేరు ప్రజలను మోసం చేయడానికి పాలక ప్రతిపక్ష అభ్యర్థులు వస్తున్నారని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఇప్పటికైనా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఆలేరు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడిపో యిందని, రాజకీయ లబ్ధి కోసం గతంలో ఎన్నో పార్టీల చెందిన అభ్యర్థులు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశాయని అన్నారు. ఆలేరు అభివృద్ధి జరగాలంటే రెవె న్యూ డివిజన్గా ఏర్పాటయితేనే ఈ ప్రాంత అభివృద్ధికి నోచుకోదని, ప్రధానమైన ప్రజల సమస్యల పట్ల రాజకీయ పార్టీలు విస్మరించడం ప్రజలను మోసం చేయడమే అవుతుందని అన్నారు. ఆలేరు రెవిన్యూ డివి జన్ సాధనతో గత ఐదు సంవత్సరాలుగా అఖిలపక్షి కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా ఉద్యమాలు, ధర్నాలు, మంత్రులకు, ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేసినట్లు గుర్తు చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆం దోళనతో, ఒత్తిడితో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి అధికార ప్రకటన చేశారు కానీ, విధానపరమైన ప్రభుత్వ ప్రకటన రాలేద ని, అందుకే ప్రజలు ఆమెను ఓడించారని అన్నారు. 20 23 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపు న పోటీ చేసిన బీర్ల ఐలయ్య అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తా నని మాట ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్న ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని అన్నారు. మాట తప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ప్రజ లను ఓట్లు అడగడం ధర్మం కాదని, రెవెన్యూ డివిజన్ కోసం జరిగిన అనేక పోరాటాలలో పాల్గొని మద్దతు తెలిపిన రాజకీయ పార్టీలు, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు స్పష్టమైన ప్రకటన చేయాలని, లేనిపక్షంలో మళ్లీ రెవెన్యూ డివిజన్ సాధనకై పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, మొరిగాడి శేఖర్, ఎండి సలీం, కళ్లెపు అడవయ్య, కేమిడి ఉప్పలయ్య, పంగా రవి, అంజిబాబు, గంప కృష్ణ, కమిటీకారి అశోక్, అయితే వెంకటేష్, మంచన మల్లేశం తదితరులున్నారు.



# చీకటి ఒప్పందాల బి ఆర్ఎస్, బిజెపికి లకు ఓటు వేస్తే వృధా అవుతుంది

**భారీ మెజార్టీతో రఘువీర్ రెడ్డి విజయం ఖాయం - పున్న కైలాస్ నేత**

మిర్యాలగూడ, ఏప్రిల్ 29, ( ప్రజా జ్యోతి ): చీకటి ఒప్పందాలతో ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నా బి ఆర్ఎస్,బిజెపిలకు ఓట్లు వేస్తే వృధా అవుతాయని పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాసనేత అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి భారీ మెజార్టీ ఖాయమని, నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఉనికి కోల్పోయిందన్నారు.బిజెపి పార్టీ అడ్రస్ గల్లంతవుంటుందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆదరిస్తున్నారన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కూతుర్ని విడుదల చేయించడం కోసం కెసిఆర్ బిజెపితో కుమ్మక్కై ఐదారు స్థానాల్లో డమ్మి అభ్యర్థులను నిలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు పూర్తిగా న్యాయం జరుగుతుందని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీనవర్గాల కోసం పెద్దపీట వేస్తుందని తెలిపారు. అనాలోచిత నిర్ణయాలతో నీటి వనరులను ఆంధ్రకు అక్రమంగా కట్టబెట్టి కరువును తీసుకువచ్చిందే కెసిఆర్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు ,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జ్ నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పార్లమెంట్ ఇన్చార్జి మెరుగు శ్రీనివాస్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల బక్క రెడ్డి ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఖా,న్ ఐ ఎన్ టి సి పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, సీనియర్ నాయకులు జిల్లా వెంకటేశ్వర్ల, పొలగాని వెంకటేష్ గౌడ్, పరంగి పుల్లయ్య పోలిశెట్టి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో శాంతి భద్రతలను విఘాతం కలిగించవద్దు

**పెదవీడు గ్రామంలో కార్డ్ అండ్ సెర్చ్ నిర్వహించిన హుజూర్ నగర్ సి ఐ చలమంద రాజు**

మఠంపల్లి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి పార్లమెంట్ ఎలక్షన్స్ కోడ్ అమలులో ఉన్నందున శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలంలోని పెదవీడు గ్రామంలో హుజూర్నగర్ సిఐ చలమంద రాజు క్వార్టర్ చర్చ్ నిర్వహించారు భాగంగా 47 బైకులు 3 ట్రాక్టర్లు మూడు టాటా ఏసీ ఆటోలు మూడు ఆటోలు పట్టుకున్నట్లు తెలిపారు. సిఐ మాట్లాడుతూ గ్రామాలలో పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలి చట్ట ఉల్లంగణ చర్యలకు పాల్పడిన ప్రజలను



ఇబ్బందులకు గురి చేసిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవ్వరూ కూడా గొడవలు పెట్టుకోవద్దు, గ్రామాల్లో అసత్య సమాచారం ప్రచారం చేయవద్దు,సోషల్ మీడియా నందు అనుచిత వాక్యలు చేయవద్దు అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలోని పాలకీడు,నేరేడుచర్ల,గరిడేపల్లి, హుజూర్ నగర్,మఠంపల్లి స్టేషన్ పరిధిలోని ఎస్సైలు 40 మంది కానిస్టేబులు పదిమంది సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

# అవకాశవాదులు మాత్రమే పార్టీ మారుతున్నారు

**నిజమైన కార్యకర్తలు బిఆర్ఎస్ లో ఉన్నారు**
**బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం**

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి) : కొంతమంది పచ్చి అవకాశవాదులుగా మారి పార్టీ నుంచి వెళ్ళిపోతున్నారని వారి వల్ల ఎటువంటి నష్టం లేదని సంస్థాన్ నారాయణపురం పట్టణ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు చిలువేరు లారీ బిక్షం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పట్టణ శాఖ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిలువేరు లారీ బిక్షం మాట్లాడుతూ తల్లి లాంటి పార్టీని వాడుకొని ఎన్నికల్లో ఓడినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోతున్నారని విమర్శించారు. మండలంలో పలువురు పదవులను అనుభవించిన వ్యక్తులు టిఆర్ఎస్ పార్టీని మోసం చేసి మరో పార్టీని మోసం చేయడానికి వెళ్తున్నారని ఆరోపించారు.



బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి నాలుగు నెలలకే కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటు అన్నారు. సొంత లాభాల కోసం పార్టీలు మారేవారు ఇతరులకు నష్టం చేకూరుస్తారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ లో నిజమైన కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మాజీ అధ్యక్షుడు జెక్కిడి యాదిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, నాయకులు ఉప్పల ఆంజనేయులు, పాలకూర స్వామి, ఎస్ కే జాన్, చిలువేరు జంగయ్య, చిలువేరు వెంకటేశం, దుర్గం జంగయ్య, వడ్డేపల్లి రాములు, రాసాల వెంకటేశం, బాకారం నాగరాజు, సవల బోయిన చంద్రశేఖర్ యాదవ్, చింతకింది ఉష తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల వాహన తనిఖీలలో 1.20 లక్షల నగదు పట్టివేత



కొండ మల్లేపల్లి, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో సోమవారం సాయంత్రం కొండ మల్లేపల్లి పట్టణంలోని హైదరాబాదు రోడ్డు లో ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో కొండ మల్లేపల్లి ప్రాంతానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి నుంచి సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న 1,20,000 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి



తిరుమలగిరి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వచ్చే నెల 13వ తారీకు నా జరిగే ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్యామ మల్లేష్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల పార్టీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు సైనికుల వల్లే పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ పిలుపునిచ్చారు సోమవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తన నివాసంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు పరచడంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని ఆయన అన్నారు గ్రామాలలో రైతులు ప్రజలు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాగునీరు లేక రైతాంగం వేసిన పంటలు ఎండిపోయి గిట్ట బాటు ధరలు రాక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన చెప్పారు గ్రామాలలో మంచినీటి ఎదరి తీవ్రంగా ఉందని తమ ప్రభుత్వం లో పది సంవత్సరాలపాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పారు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానం తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ జడ్పిటిసి దుప్పటి అంజలి రవీందర్ మండల కార్యదర్శి తెడ్డు భాస్కర్ వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలి

**ఎన్నికలలో పోటీల్లో ఉన్న అభ్యర్థులు సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, నియమ నిబంధనలను పాటించాలి**
**ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎవరైనా ఉల్లంఘించినట్లు తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్య తీసుకుంటం**
**జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి**



నల్లగొండ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి): నల్గొండ పార్లమెంటు ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుత వతావరణంలో నిర్వహించేందుకు లోక సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులందరూ సహకరించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు,సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి కోరారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులతో ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్లో సమావేశమయ్యారు. నల్గొండ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి బాగా అమలు చేస్తున్నారని, లోక సభ ఎన్నికలలో పోటీల్లో ఉన్న అభ్యర్థులు సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, నియమ నిబంధనలను తు. చ తప్పక పాటిస్తూ ఎన్నికల సంఘానికి సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎవరైనా ఉల్లంఘించినట్లు తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్య తీసుకుంటామని తెలిపారు .జిల్లాలో లోక సభ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎక్కువ మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసేలా సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మాట్లాడుతూ లోక సభ ఎన్నికలలో భాగంగా నల్గొండ పార్లమెంట్ స్థానానికి మొత్తం 31 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, సోమవారం 9 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, 22 మంది పోటీలో ఉండగా, వారికి గుర్తులు సైతం కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి వారి ఎన్నికల ఖర్చులను నమోదు చేయడం జరుగుతుందని, అభ్యర్థులు పూర్తిగా ఖర్చులకు సంబంధించిన అంశాలను అవగాహన కలిగి ఉండాలని కోరారు. అదేవిధంగా అభ్యర్థుల ఎన్నికల ఏజెంట్లను సైతం నియమించడం జరుగుతుందని వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం డిప్యూటీఆర్ఓ ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## రెండో విడత రాండమైజేషన్ నిర్వహించిన సూక్ష్మ పరిశీలకు

నల్లగొండ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి): లోక సభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి సమక్షంలో లోక సభ ఎన్నికల సూక్ష్మ పరిశీలకుల రాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన గదిలో నిర్వహించడం జరిగింది. సూక్ష్మ పరిశీలకుల రెండవ విడత నిర్వహించిన రాండమైజేషన్ కార్యక్రమంలో మొత్తం 329 మంది కి 20 శాతం రిజర్వ్ తో కలుపుకొని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా విధులను కేటాయిస్తూ చేయటం జరిగింది. రెండో విడత రాండమైజేషన్ నిర్వహించిన సూక్ష్మ పరిశీలకు మే 3 వ తేదీన ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 3 గంటలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఈ రాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ తో పాటు, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవెన్యూ అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ట్రైనింగ్ నోడల్ అధికారి బిక్షపతి, డి ఆర్ డి ఓ, మ్యాన్ పవర్ నోడల్ అధికారి నాగిరెడ్డి, ఎల్ డి ఎం శ్రామిక్ తదితరులు హాజరయ్యారు.

## సమయపాలన పాటించని వైద్యులపై చర్యలు తీసుకోవాలి

అనంతగిరి ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి): అనంతగిరి మండలంలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లో వైద్యులు సమయపాలన పాటించకుండా ఇష్టాతీరుగా విధులకు హాజరవుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఉదయం 11 గంటలు గడిచిన సబ్ సెంటర్ తెరుచుకోకపోవడంతో గర్భిణీలు, షుగర్ ,బిపి పలు రకాల వైద్యం కోసం వచ్చిన రోగులు వెనుతిరిగి పోవాల్సి వస్తుందని గ్రామస్తులు ఆరోపించారు. వేసవికాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉందని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నప్పటికీ ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులే అందుబాటులో లేకపోవడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామాలలో ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో వృద్ధులు, ఉపాధి కూలీలు ఎండ దెబ్బకు గురై చాలా మంది బడుగు బలహీన వర్గాల కుటుంబాలు ప్రైవేటు హాస్పటాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నది అన్నారు సమయపాలన పాటించని వైద్యాధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకొని వేసవిలో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని గ్రామస్తులు కోరారు.



# ప్రజా సమస్యలు తెలియని డబ్బు నాయకులు వస్తున్నారు

**ప్రజలు జాగ్రత్తగా ఓటేయ్యాలి..**
**సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్**

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 29, (ప్రజా జ్యోతి) : ప్రజా సమస్యలు తెలియని డబ్బు నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ విమర్శించారు. తమ వద్ద ఉన్న కోట్లాది రూపాయలను వెదజల్లి ఎన్నికల్లో గెలవాలని వస్తున్నారని ప్రజలు జాగ్రత్తగా ఓటెయ్యాలని సూచించారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని పలు గ్రామాలలో సిపిఎం పార్టీ అభ్యర్థి జహంగీర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు ఏనాడూ ప్రజా సమస్యలను పట్టించుకోలేదన్నారు. కేవలం పదవుల కోసం డబ్బు సంచులతో ప్రజలను కొనాలని చూస్తున్నట్లు విమర్శించారు. తాను గత 35 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్నట్లు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులపై గత పది సంవత్సరాలుగా కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. పైపై మాటలతో ప్రజలను మభ్య పెట్టారని విమర్శించారు. మూసి కాలువ లో వస్తున్న నీరంతా కలిసితమైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నీటి వాడకంతో ప్రజలకు అనేక రకాల జబ్బులు వస్తున్నట్లు వివరించారు. బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఐదేళ్లు ఎంపీగా ఉండి ఏ ఒక్క సమస్యను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజలకే తెలియని వ్యక్తి అని డబ్బులు వెదజల్లి గెలవాలని వస్తున్నట్లు ఆరోపించారు. ఇలాంటి నాయకులను ఎన్నుకొని పార్లమెంటుకు పంపిస్తే ఏం చేస్తారని ప్రశ్నించారు. జిల్లాపై కనీస అవగాహన లేని వ్యక్తులను పోటీలో నిలపడం పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. నాటి సాయుధ పోరాటం నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీలు ప్రజా సమస్యలపైనే పోరాడుతున్నాయని వివరించారు.





సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో సిపిఎం రాష్ట్ర నాయకులు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దోనూరు నర్సిరెడ్డి, నాయకులు ఆమనగంటి వెంకటేష్, మాధవరెడ్డి, శ్రీనివాస చారి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దొంతగోని పెద్దులు, దొంతగోని అమరేందర్, చిలువేరు గాలయ్య, లాలయ్య, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 8 పిర్యాదులు

**ప్రజలను ఇబ్బందులు పెడితే చట్టపరమైన చర్యలు.**
**ఎన్నికల వేల తగాదాలు పెట్టుకోవద్దు.**
**జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే.**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 8 పిర్యాదు వచ్చినాయి,వివిధ సమస్యల పై బాధితుల నుండి వచ్చిన అర్జీలను, జిల్లా ఎస్పీ స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో,బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలి,చట్టఉల్లంగన చర్యలకు పాల్పడిన,ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవ్వరూ కూడా గొడవలు పెట్టుకోవద్దు,గ్రామాల్లో అసత్య సమాచారం ప్రచారం చేయవద్దు,సోషల్ మీడియా నందు అనుచిత వాక్యలు చేయవద్దు అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ గురువు జానారెడ్డి రుణం తీర్చుకునేందుకు తిరిగి కాంగ్రెస్ లోకి వచ్చాం.... పదవుల కోసం కాదు

**కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తాం - చైర్మన్ భార్గవ్**



మిర్యాలగూడ ఏప్రిల్ 29, ( ప్రజా జ్యోతి ): తమ రాజకీయ గురువు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి రుణం తీర్చుకునేందుకు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరామని, జానారెడ్డి తనయుడు నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం బేషరతుగా కృషి చేస్తామని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రకటించారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని వాసవి భవన్లో 12 మంది కౌన్సిలర్లు, 15 మంది వార్డు ఇన్చార్జులు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు డిసిసిబి డైరెక్టర్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ లతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఘర్ వాపసి పిలుపుమేరకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులమైన తాము , మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి సమక్షంలో చేరడం జరిగిందన్నారు. తమ చేరికను తాత్కాలికంగా నిలిపివేశారని, అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. తాము కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి డిమాండ్లు లేకుండా చేరామన్నారు. తన రాజకీయ జీవితం కాంగ్రెస్ తోనే ప్రారంభమైందని, కొన్ని కారణాలు, ఒత్తిడి వల్ల గతంలో బిఆర్ఎస్ పార్టీలోకి మారామని తెలిపారు. ఆ పార్టీలో ఉన్నప్పటికీ మేము కాంగ్రెస్కు చెందిన ఏ ఒక్కరిపై అక్రమ కేసులు పెట్టలేదని, ఎవరినీ వేధింపులకు గురి చేయలేదని ఆయన స్పష్టం చేశారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించేందుకు మా వంతు ప్రచారం చేస్తామని ఆయన తెలిపారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో తమకు ఎలాంటి వ్యక్తిగత విభేదాలు లేవని స్పష్టం చేశారు.మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పిలిస్తే కలిసి పని చేస్తామని, రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీ సాధించేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు మెరుగు రోశయ్య, తిరునగరు నాగలక్ష్మిభార్గవ్, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు బంటు రమేష్, ఇంద్ర గోవింద రెడ్డి, పత్తిపాటి సంజాత నవాబ్, ఉదయ భాస్కర్, సాధిఖ ఖాదర్, ఉబ్బపల్లి వెంకమ్మ సోములు, దేవకమ్మ అయోధ్య, అమృతం దుర్గా సత్యం, చీదల్ల సత్యవేణి శ్రీనివాస్, మలగం రమేష్, ఎండి అబ్దుల్ సలీం, నాయకులు కోలా వెంకన్న, ఉబ్బపల్లి మధుసూదన్ రావు, చల్ల వెంకట్ రాములు, గొంగడి సైదిరెడ్డి, ఎండి.తౌఫిక్, వేముల దుర్గారావు, పుప్పాల సుబ్బారావు, రేపాల రమేష్, నాగేంద్రచారి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కోలా వెంకన్న ముదిరాజ్, మెరుగు సంజయ్, సముద్రాల వినయ్, పూల నాగరాజు, కొల శ్రీను, అంజయ్య పాల్గొన్నారు.

## పలువురి వివాహ వార్షికోత్సవ కార్యక్రమాలలో పాల్గొని ఆశీర్వదించిన : ఎమ్మెల్యే మందుల సామేలు



తిరుమలగిరి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుకూరు లక్ష్మయ్య మంగ మరియు ధరావత్ జుమ్మిలాల్ పద్మ ల వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ఇరువురి దంపతులను ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు కలకాలం నవ దంపతులుగా కలిసి మెలిసి దాంపత్య జీవనం కొనసాగాలని దీవించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజ్ నరేష్ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య సీనియర్ నాయకులు సుంకరి జనార్ధన్ కిష్టు నాయక్ రాములు నాయక్ రాము గౌడ్ పానుగంటి గణేష్ వెంకన్న గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ముదిరెడ్డి ఆది రెడ్డి ఆశయ సాధన కృషి చేయాలి

**మెదరమేట్ల వెంకటేశ్వరరావు**



మునగాల ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి): మండలంలో సిపిఎం పార్టీ అమరవీరుల సంస్మరక భవనం లో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ స్వర్గీయ ముదిరెడ్డి ఆదిరెడ్డి 27 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వర్లరావు మాట్లాడుతూ మండలంలో పెద ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి గొప్ప వ్యక్తి అని అన్నారు.రానున్న రోజులలో కామ్రేడ్ ముదిరెడ్డి ఆదిరెడ్డి ఆశయ సాధన కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కార్యదర్శి చందా చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు బుర్రి శ్రీరాములు, మండల నాయకులు సైదా, కొండారెడ్డి, వెంకన్న, విజయలక్ష్మి, స్వరాజ్యం, పలువురు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన..

**అడిషనల్ కలెక్టర్ ప్రియాంక**



అనంతగిరి ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి): మండల పరిధిలోని శాంతినగర్ రహదారి పక్కన గల ప్రభుత్వ భూమిలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు అడిషనల్ కలెక్టర్ ప్రియాంక స్థలాన్ని సోమవారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. శాంతినగర్ రహదారి పక్కన ఉన్న సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వభూమిని పరిశీలించినట్లు తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో అన్ని విధాలుగా అనుకూలంగా ఉండడంతో శాంతినగర్ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతిపాదనల నివేదికలు పై అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులతో సోలార్ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, మండల తహసిల్దార్ రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి పేదలకు వరం

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఎల్ఓసి పేద ప్రజలకు వరం అని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ సౌజన్యంతో ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ



ప్రభుత్వం మంజూరు చేసిన 2,70,000 రూపాయల చెక్కును భూదాన్ పోచంపల్లి మండలంలోని మెహర్ నగర్ గ్రామానికి చెందిన పబ్బు భారతమ్మకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కోట సురేందర్ వార్డ్ మెంబర్ కళ్లెం సాయిలు కోట భాస్కర్ యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు కుందారపు మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచి ఆకుల శ్రీలత పబ్బు రజిత యంజల కృష్ణ పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశం అభివృద్ధి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యన్నం శివకుమార్**

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి): దేశం అభివృద్ధి చెందాలి అంటే కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమని బిజెపి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి యన్నం శివకుమార్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని 9వ వార్డులో బిజెపి పార్టీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలం పువ్వుకు ఓటేసి బూర నర్సయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు డబ్బికారు సాహెష్, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ గంజి బస్వ లింగం అలే శ్రీనివాస్ యువజన మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వలస నాయకులకు అధికారం కోల్పోయాక
# కాంగ్రెస్ తమ పుట్టిల్లు అని గుర్తుకు వచ్చిందా

**మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు**



మిర్యాలగూడ, ఏప్రిల్ 29, ( ప్రజా జ్యోతి ): బిఆర్ఎస్ అధికారం కోల్పోగానే, కాంగ్రెస్ తమ పుట్టిల్లు అంటూ కల్లబొల్లి మాటలతో పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు మాట్లాడుతూ పదేళ్లుగా టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ ఇటీవల కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ చైర్మన్ భార్గవ్ కాంగ్రెస్ పార్టీ నా పుట్టినిల్లు అని ఇప్పుడు మాట్లాడుతున్నారని, గత పది సంవత్సరాల నుండి ఇక్కడున్నటువంటి మా నాయకులు పై కేసులు పెడుతున్నప్పుడు పుట్టినిల్లు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. మున్సిపాలిటీ కమాటీలకు రావాల్సిన జీతభాత్యాలను ఒక్కొక్కరివి 43 వేల రూపాయల అలవెన్స్ లను ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న విషయాన్ని వారు మర్చిపోవద్దని వారన్నారు.

పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ భార్గవ్ జానా రెడ్డి ని తన గురువని వారి కుమారుడి గెలుపు కోసం మేము కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నామని మాయమాటలు చెబుతున్నారని, వారు నిజంగా రఘువీర్ గెలుపు కోసమే శ్రమించే వారైతే కాంగ్రెస్ పార్టీలోకి రానవసరం లేదని, వారు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే మెజార్టీ తగ్గుతుంది కానీ పెరగదు అనే విషయాన్ని పార్టీ పెద్దలు గుర్తించాలన్నారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారందరం కూడా సమైక్యంగా సమిష్టిగా ఉన్నామని టిఆర్ఎస్ నాయకుల్ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని మా సమైక్యతను సమిష్టిని దెబ్బతీసే విధంగా అధిష్టానం చర్యలు ఉండకూడదని నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి చేరికలు మాకు అక్కర్లేదనిఅన్నారు.

తమ్మడ బోయిన అర్జున్ మాట్లాడుతూ జానారెడ్డి కుటుంబం కోసం భార్గవ్ పార్టీలోకి వస్తున్నానని చెబుతున్నారని, మరి బై ఎలక్షన్స్ లో జానా రెడ్డి కి వ్యతిరేకంగా సాగర్ నియోజకవర్గంలో ఎలా ప్రచారం చేశారని,అప్పుడు జానారెడ్డి గుర్తు రాలేదా అని, జానా రెడ్డి గురువు అనే విషయం మర్చిపోయారా అని ఏద్దేవా చేశారు. ఇన్ని రోజులు మున్సిపాలిటీని దోచుకొని సంపాదించిన ఆస్తులను కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నాడనే విషయం అందరికీ తెలుసని,కాకమ్మ కబుర్లు నమ్మే పరిస్థితిలో మిర్యాలగూడ పట్టణ ప్రజలు లేరు అనే విషయాన్ని భార్గవ్ గుర్తుంచుకోవాలని వారన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, గంధం రామకృష్ణ, జావిద్,జానీ, రవి నాయక్,జలంధర్ రెడ్డి, చల్ల వెంకన్న,గుంజ శ్రీనివాస్,కోడి రెక్క ఇంద్ర కుమార్, మాజీ కౌన్సిలర్లు శనగోని యాదగిరి బల్గురు శ్రీనివాస్ పాదూరి ప్రసాద్ ఎన్ఎస్ఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్ సలీం మరియు వార్డు కౌన్సిలర్లు ఇన్చార్జిలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలో చేర్చండి భవితకు బాటలు వెయ్యండి



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి): ఒకటి నుండి ఐదు సంవత్సరాలు లోపు పిల్లలను మీ దగ్గరలోని అంగన్వాడీలో చేర్చండి పిల్లల భవితకు బాటలు వెయ్యాలని అంగన్వాడీ సుపరవైజర్ పద్మ కోరారు. భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారము పోచంపల్లి-2 అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థలకు ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా అంగన్వాడీ సుపరవైజర్ పద్మ హాజరై విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల పోషణకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని ఈ అవకాశాలను తలిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బి.శోభ ఆయా పిల్లలు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశం అభివృద్ధి చెందుతుంది

**అక్కెనపల్లి సత్తయ్య**



నార్కట్ పల్లి ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి) సోమవారం అక్కెన పల్లి గ్రామంలో భారత ప్రధాత అయిన నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి నీ ప్రజలకు తెలియజేస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపును కోరుతూ లక్షకు పైగా తగ్గకుండా ప్రతి ఒక్కరు ఓటు వేసి అత్యధికా మెజారిటీతో ప్రతి ఒక్కరు పార్టీ కోసం పని చేయాలని అక్కెనపల్లి సత్తయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగస్వామి, గణేష్, కావటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారా మిలటరీ బలగాల కవాతు



తిరుమలగిరి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మండలం కేంద్రంలోని పలు గ్రామాలలో వచ్చేనెల మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎటు వంటి అలజడులు జరగకుండా ఓటర్ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలనే ఉద్దేశంతో మండల కేంద్రంలోని తాటిపాముల మామిడాల జలాల్పురం వెలిశాల గ్రామాలలో సీఐ రఘువీర్ రెడ్డి తిరుమలగిరి ఎస్ఐ కే సత్యనారాయణ ఆధ్వర్యంలో పారా మిలటరీ బలగాలు పోలీసుల కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి ఘర్షణలు అలజడులు జరగకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉద్దేశంతో ముందు జాగ్రత్త చర్యగా ప్రారంభి నిర్వహించామని తెలిపారు ఎన్నికల సందర్భంగా ఎవరైనా శక్తులు అల్లరి మూకలు అలజడులు సృష్టిస్తే వాటిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు

# కుర్రరం గ్రామం లో పైపు లైన్ లీకేజీ సమస్యలు పట్టించుకోని అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలిలి



రాజాపేట ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి): రాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలో ప్రధాన రోడ్డుపై తాగునీటి పైపులైను గుంత తీసి వదిలేశారు. గత వారం రోజుల క్రితం మంచినీటి పైప్ లైన్ కోసం గుంత తీసి వదిలేశారు. ప్రధాన రోడ్డుపై గుంత తీసి వదిలేయడంతో వాహనదారులు ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఓవైపు మంచినీటి పైప్లైన్ వద్ద లీకేజీ ఏర్పడి నీరు నిలవడంతో కుక్కలు పందులు నీళ్లు తాగుతున్నాయి. అదే పైపులు ద్వారా మంచినీటి బోరు నీటిని గ్రామపంచాయతీ ఫిల్టర్ కు మంచినీరు సరఫరా చేస్తున్నారు దీంతో కలుషితమైన నీరు ఫిల్టర్ ద్వారా ప్రజలకు సరఫరా అవుతుందని వెంటనే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చడం తో పాటు లీకేజీ వ్యవస్థను సరి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇన్ని రోజులుగా గ్రామ సమస్యలు పట్టించుకోకుండా గుంత తీసి ప్రజల జీవితాలను గాలికి వదిలేసిన గ్రామ అధికారులపై బాధ్యులపై ఉన్నతాధికారులు స్పందించిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.




# అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా నమోదు చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంతు కే.జెండగే

భువనగిరి,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి): సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రమయుమ్,ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేశ్ రంజన్, సాయన్ దేబర్మ సమక్షములో ఎన్నికల బరిలో నిలిచిన 39 అభ్యరులు,వారి ప్రతినిధులకు జిల్లా కలెక్టరు ఎన్నికల వ్యయం పైన వివరించడం జరిగింది. భువనగిరి పార్లమెంట్ లోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఎన్నికలలో రేట్ కార్డు ప్రకారం,అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా మూడు,రిజిష్టర్లలో ప్రతి రోజూ వ్యయ ఖర్చులు,క్యాష్ వివరాలు బ్యాంక్ ట్రాన్సాక్షన్స్ నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో,మొత్తం మూడు సార్లు అభ్యర్ధి లేదా అతను సూచించిన ప్రతినిధి ద్వారా ఎన్నికల ఖర్చు వివరాలు అందించాలని,ఒక వేళ అందించినట్లయితే

1951 యాక్ట్ సెక్షన్ 10-%ా% క్రింద మూడు సంవత్సరాలు పోటీ చేయడానికి అర్హత కోల్పోతారని తెలిపారు.ప్రతి ఒక్క అభ్యర్ధి 95 లక్షల వరకు ఖర్చు చేయవచ్చునని, ఎన్నికలు,అయిన తర్వాత రిటర్నింగ్ అధికారి వద్ద ఎన్నికల ఖర్చు ఫైనల్ రీకన్సిలేషన్ చేసుకోవాలని తెలిపారు.సువిధ ద్వారా ర్యాలీలు, సమావేశాలు, సభలకు సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వద్ద నుండి అనుమతులు పొందవచ్చునని, తేదీ సమయం,స్పష్టంగా తెలియచేయాలనిసూచించారుఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్,జిల్లా స్థానిక సంస్థల అదనపుకలెక్టరు కె.గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా ధైర్యంగా ముందుకు సాగాలి

## జిల్లా వైద్య అధికారి పాపారావు




భువనగిరి,ఏప్రిల్ 29: (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య అధికారి విద్యార్థులకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు.10వ తరగతి పరీక్షా ఫలితాలు వస్తున్న సందర్భంలో విద్యార్థులు ఎవరూ తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు జీవితము,ఒక వరం లాంటిది క్షనికావేశంలో దానిని శూన్యం చేయరాదు,చదువు జీవితంలో ఒక భాగం మాత్రమే చదివే జీవితం,కాదు చదువు రానివారు,లేదా చదువు ఫెయిల్ అయినవారువ్యాపారం చేస్తూ జీవితంలో ఎంతో ఉన్నత స్థానం సంపాదించిన వారు ఎందరో,ఉన్నారు చదువులో ఫెయిల్,అయినంత మాత్రాన జీవితము అయిపోయినట్టు కాదు ఇంకా,ఎన్నో అవకాశాలు ఉన్నాయి.ఒక్కొక్కరికి తనలో ఒక కల లేదా ఒక ఇష్టం ఉంటుంది.దానిని మీరు గుర్తించిన మీ జీవితం ఆ వైపుగా సాగిపోవచ్చు.వెతికితే ఎన్నో అవకాశాలున్నాయి ఫెయిల్ అయిన వారు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దు.మీరు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు వరకు ఎన్నో పరీక్షలు రాసి ఉంటారు వాటిలో ఉత్తీర్ణులైనారు,ఒకటో తరగతి నుంచి,యూనిట్ టెస్ట్ లు త్రైమాసిక పరీక్షలు,అర్ధ సంవత్సర పరీక్ష లు,ప్రీ ఫైనల్ పరీక్ష లు,ఫైనల్ పరీక్ష లు,ఈ విధంగా సంవత్సరానికి 5 సార్లు పదో తరగతి వరకు అంటే 50 పరీక్షలు పాస్ అయి ఈ ఒక్క పరీక్షలో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితంలో ఓడిపో యినట్లు కాదు ఎంతో సాధించాల్సి ఉంటుంది ఫెయిల్ అయితే వెంటనే ఇన్స్టెంట్ మరియు,సప్లమెంటరీ పరీక్షలు ఉంటాయి లేదా ఏదైనా వ్యాపారం చేసుకుని జీవితాన్ని కొనసాగించాలి ఈ ప్రపంచాన్ని చూడాలి,జీవితంఅనుభవించాలి,అంతే కానీ అర్ధంతరంగా జీవితమూ,సాలించవద్దు. మీ అమ్మానాన్నలకు, అన్నదమ్ములకు,అక్క చెల్లెలు, బంధువులకు,కన్నీరు మిగిల్చవద్దు.వారితో కలిసి జీవించాలని దృఢంగా ఉండాలి ఏదైనా సాధించగలనని నమ్మకము పెంచుకోవాలి మీరు సాధించిన విజయాలను గుర్తించుకోవాలి.మీకు ఇష్టమైన మరియు మీకు ధైర్యం చెప్పే వారి దగ్గరకు వెళ్లాలి మీరు జీవించడం ఎంతో ముఖ్యం అని గుర్తించాలి.మంచి మిత్రులను కలిసి ఈ విషయాలను చర్చించండి కొన్ని రోజులు గడిచిపోతే ఎవరు గుర్తుంచుకోరని,గమనించాలి కడుపునిండా ఆహారం తీసుకొని నీడలో ఆటలలో మునిగి తేలాలి,నీడలో వ్యాయామాలకు సమయం కేటాయించాలి,జీవితము సాలించడం కన్నాజీవించడము ఎలానో,ఆలోచించాలి మీ చుట్టు ప్రక్కల ఎంతోమంది చదువుకున్న ఫెయిల్ అయి ఏం చేస్తున్నారో చూడాలి ఒంటరిగా,ఉండకూడదు మిత్రులతో బంధువులతో కలిసి ఉండాలి తల్లిదండ్రుల్లారా పిల్లలపై ఒత్తిడి చేయకండి చదివే ముఖ్యము కాదు దానికన్నా మీ పిల్లలే మీకు ముఖ్యమని తెలుసుకోండి మీ ఒత్తిడి వల్ల మీకు పిల్లలు లేకుండా పోతే అది తీరని లోటు అని గుర్తించండి ఎవరో మెచ్చుకుంటారని,హేళన చేస్తారని వారి గూర్చి ఆలోచించకండి.మీ గూర్చి మీ పిల్లల గూర్చి ఆలోచించాలి పిల్లలకు ఈ సమయంలోనే మీరు ధైర్యం చెప్పాలి అండగా నిలబడాలి వారిని నిలుపు కోవాలి చేయి జారితే మీకు మీ పిల్లలు దూరమై పోతారు మానసికంగా,మరియు,ఏమైనా ఒత్తిడిలు,ఉన్నట్లయితే మీ పిల్లలను డాక్టర్ ప్రీతి స్వరూప్ సైకియాట్రిస్ట్ జిల్లా ఆసుపత్రి భువనగిరిలో ఉంటారు వారిని సంప్రదించి మీ సమస్యలకు పరిష్కారము చూసుకోండి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసినట్లయితే మీ సమస్యలకు పరిష్కారము దొరుకుతుంది దయచేసి మీ విలువైన ప్రాణాలు తీసుకోకండి యాదాద్రి జిల్లా వైద్య అధికారి పాపారావు